

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం 20 మార్చి 2025 5 పేజీలు



### ధాన్యం సేకరణ ప్రక్రియ
# సజావుగా కొనసాగేలా కృషి చేయాలి

- నేటి నుండి అందుబాటులోకి కొనుగోలు కేంద్రాలు
- రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు
- సన్నాహక సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. రైతులు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. రబీ వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో బుధవారం ఆయా శాఖల అధికారులతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలు, ఐకెపి సీసీలు, మెప్మా ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 20వ తేదీ నుండి జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో యాసంగిలో సాధారణానికి మించి అధిక విస్తీర్ణంలో వరి పండించారని, లక్షా 69 వేల హెక్టార్ల పైచిలుకు విస్తీర్ణంలో వరి సాగు చేశారని అన్నారు. మొత్తం 11.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా వేయగా, 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం (మిగతా 2లో)





### ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి లక్ష్యానికి అనుగుణంగా
# అర్హులైన వారికి ఋణాలు మంజూరు చేయాలి
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి వివిధ అంశాల్లో లక్ష్యానికి అనుగుణంగా అర్హత గల వారికి ఋణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ బ్యాంకుల అధికారులు, మేనేజర్లు, పలు ప్రభుత్వ శాఖల అధికారులతో డిసెంబర్ 2024 మాసంతానికి అంతమయ్యే ప్రగతిని సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పంట రుణాలు, వ్యవసాయ అనుబంధ ఋణాలు, ఏం.ఎస్.ఏం.ఈ., హౌసింగ్, విద్య ఋణాలు వంటి వాటి పై సమీక్షించారు. జిల్లాలో వ్యవసాయ ఆధారిత రుణాలకు అవకాశాలు ఉన్నందున పంట, అనుబంధ ఋణాలు పెంచవలసిందిగా ఆదేశించారు. జిల్లాకు రవాణా సౌకర్యాలు కల్గి ఉన్నందున ఏం.ఎస్.ఏం.ఈ., టర్మ్ ఋణాలు పెంచాలని సూచించారు. డిసెంబర్ 2024 నాటికి అంతమయ్యే మాసాంతానికి 6412.60 కోట్ల కు గాను 4186 కొట్లు సాధించడం జరిగిందని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ప్రాధాన్యత రంగా రుణాలను పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం వచ్చే ఆర్థిక సంవత్సరానికి నాబార్డ్ సిద్ధం చేసిన ప్లాన్ ను ఆవిష్కరించడం జరిగింది. జిల్లాలో 100 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం తోపాటు ప్రజలకు మోడల్ CSC ల ద్వారా ప్రభుత్వ, బ్యాంకింగ్, (మిగతా 2లో)




# బట్టి బడ్జెట్ సబ్బండ వర్గాలను నిరాశపరిచింది
### - ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:22**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి సంబందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఉద్దేశించి ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతు.. తెలంగాణ సబ్బండా వర్గాలను మోసం చేసే విదంగా అన్ని వర్గాల ప్రజల ఆశలను నిరాశలుగా మర్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేసారు తప్పితే వాటి అభివృద్ధికి గత బడ్జెట్‌లో కానీ ప్రస్తుత బడ్జెట్‌లో కానీ చిల్లి గవ్వ కూడా కేటాయింపులు జరగలేదన్నారు. తెలంగాణ స్వరాష్ట్రము కోసం అసువులు బసిన అమరుల కుటుంబాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపెట్టిందని మండిపడ్డారు అమరుల కుటుంబాలకు 25 వేలు, ఉద్యోగం, ఇళ్ళ ఊసే బడ్జెట్‌లో లేదని అన్నారు. ఐటీ అభివృద్ధికి కేవలం 774 కోట్లు, కానీ మైనార్టీల సంక్షేమానికి 3,591 కోట్లు! అభివృ ద్ధికి బదులుగా మతపరమైన మోజుకే కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తూ యువత భవిష్యత్తుతో ఆటలు ఆడుతుందని మండిపడ్డారు. బీసీ సంకేమనికి లక్ష కోట్లు అన్ని ఎన్నికల ప్రచారంలో (మిగతా 2లో)



# మొరం అక్రమ తవ్వకాలు
### - పట్టించుకోని అధికారులు



**సూర్య -మోపాల్**

నిజమాబాద్ జిల్లా మోపాల్ మండల్ లోని, సిరిపుర్, మల్లారం, గ్రామాల పరిధిలో ఓ గుట్ట నుండి అక్రమంగా మొరం పట్ట పగలే అక్రమ తవ్వకాలు జరుగుతున్నప్పటికి అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవరించడంపై విమర్శలు వస్తున్నాయి. నాయకుల, అధికారుల పేర్లు చెప్పి పగలు, రాత్రిళ్ళు. తవ్వకాలు జరుపుతున్నారు. అక్రమ (మిగతా 2లో)

### మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను
# వేగవంతం చేయాలి
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మోడల్ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, రెండు పడక గదుల ఇండ్ల కాలనీలకు మిషన్ భగీరథ నీటి సరఫరా లపై సంబంధిత(మిగతా 2లో)



# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. ఇందులో 6.80 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం, దొడ్డ రకం 2.20 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని నిర్ణయించామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసారి జిల్లాలో 664 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 472 కేంద్రాలు, దొడ్డు ధాన్యం సేకరణకు 192 కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో అత్యధికంగా 481 కేంద్రాలు, ఐకెపి 107, డీసీఎంఎస్ ద్వారా 68, మెప్మా ఆధ్వర్యంలో 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్నిమౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తగిన నీడ, నీటి వసతి కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. తహసీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు ప్రతిరోజూ క్రమం తప్పకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ చేయాలని, ఏమైనా సమస్యలు గమనించిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే ట్యాబ్ ఎంట్రీలు జరపాలని, తద్వారా వారికి త్వరితగతిన చెల్లింపులు జరిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. బిల్లుల చెల్లింపుల్లో అనవసర తప్పిదాలకు పాల్పడుతూ, నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, ధాన్యం సేకరణలో క్షేత్రస్థాయి అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటదివెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. నాణ్యతా ప్రమాణాలను సాకుగా చేసుకుని రైతులను నష్టపర్చే ప్రయత్నాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, రైతుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశమైనందున ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూర్చుస్తామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కాగా, రైతులు దళారులకు ధాన్యం కట్టబెట్టి మోసపోకుండా, ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజా గౌడ్, జెడ్పి సిఈఓ సాయాగౌడ్, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# 21 సెంచరీ ట్రాన్స్ఫరబుల్ స్కిల్స్ శిక్షణ తరగతు మూడు రోజులు నిర్వహిస్తాం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలలో 3 రోజుల 21 సెంచరీ ట్రాన్స్ఫరబుల్ స్కిల్స్ , శిక్షణ తరగతులు ప్రారంభం ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల ,కామారెడ్డి లో కళాశాల టి యస్ కె సి మరియు టాస్క్ ఆధ్వర్యంలోలి ద్వితీయ మరియు తృతీయ సంవత్సరం విద్యార్థులు కొరకు 3 రోజుల 21 సెంచరీ ట్రాన్స్ఫరబుల్ స్కిల్స్ , శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభం అయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డా కె విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ డిగ్రీ మార్కులపై మాత్రమే ఆధారపడకుండా ప్రత్యేకమైన స్కిల్స్ ఉన్నపుడు మాత్రమే పోటీని తట్టుకొని ఉన్నత స్థానంలో




ఉంటారని ప్రతి నిత్యం స్కిల్స్ ను అభివృద్ధి పరుచుకుంటూ తమని తాము మారుతున్న కాలానికనుగుణంగా మార్చుకున్నపుడే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ,కళాశాలలో 3 రోజులపాటు జరిగే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు . ఈ శిక్షణ తరగతులు శుక్రవారం వరకు కొనసాగుతాయని తెలిపారు ఈ సందర్బంగా కళాశాల టి యస్ కె సి సమన్వయకర్త డా రాజ గంభీర్ రావు మాట్లాడుతూ స్కిల్స్ ఉన్నపుడే చదువుకున్న డిగ్రీ కి వాల్యూ ఉంటుందని స్కిల్స్ నేర్చుకోవడంలో ముందు ఉండాలని పేర్కొన్నారు శిక్షణ తరగతులకు రిసోర్స్ పర్సన్ గా వచ్చిన రామ్ మనోజ్ విద్యార్థులకు మూడు రోజులలో కమ్యూనికేషన్ స్కిల్స్ ,ప్రెసెంటేషన్ స్కిల్స్ పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్ ,టైం మానేజ్మెంట్ , ఏ ఐ స్కిల్స్ వంటి వివిధ స్కిల్స్ లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దుతారు. ఈ కార్యక్రమంలో టి యస్ కె సి సమన్వయకర్త డా రాజ గంభీర్ రావు,టి యస్ కె సి మెంటర్ అజహారోద్దీన్ ,టి యస్ కె సి మెంబర్ ఫర్హీన్ ఫాతిమ,రిసోర్స్ పర్సన్ రామ్ మనోజ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**సూర్య ఎల్లారెడ్డి**

ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న బాధిత కుటుంబానికి భరోసగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు ఎమ్మెల్యే మదన్మోహన్ గారి ఆదేశాల మేరకు 5,000 రూపాయల ఆర్థిక సాయం ను మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అందించారు ఎల్లారెడ్డి మండలంలోని జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన గంపల కుమార్ అనారోగ్యంతో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని నాగేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ బుధవారం ఆస్పత్రికి వెళ్లి గంపల కుమార్ నీ పరామర్శించారు. అనారోగ్య స్థితిలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయం అడిగి తెలుసుకున్నకొని ఆపత్కాలంలో ఆపద్బాంధవుడుగా మానవతా దృక్పథంతో గంపల కుమార్ కు తన వంతుగా 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి, అధైర్య పడొద్దు, ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆసుపత్రి డాక్టర్ నాగేశ్వరావు తో మాట్లాడారు ఆరోగ్య విషయం అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వీరితోపాటు మాజీ జెడ్పిటిసి సామెల్, జంగమయ్యపల్లి పవన్, తదితరులున్నారు.



# ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి లక్ష్యానికి అనుగుణంగా అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆధార్ సేవలను విస్తృతం చేయుటకై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదేశాలు జారీచేయడం జరిగాయి. అందులో భాగంగా ఈ రోజు బ్యాంకర్ల సమావేశంలో మోడల్ %ఎంఎ% కేంద్రం సంబంధించిన ప్రాజెక్టు ఆమోదించడం జరిగిందని తెలిపారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం క్రింద ఈ మోడల్ %ఎంఎ% కేంద్రాలకు దరఖాస్తు చేసుకోవాలని యువతను కోరారు. %గాఎవన్గ్రుజూ% క్రింద సబ్సిడీతో ఋణాలు 60 నుండి 80 శాతం మంజూరు చేయనున్నారని తెలిపారు. మహిళా శక్తి క్రింద ఈ పథకంలో మహిళలకు 40 నుండి 50 శాతం కేటాయించ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, నాబార్డ్ డిడిఎం ప్రవీణ్, ఆర్బిఐ ఏజిఎం పృథ్వి, ఎల్.డి.ఏం. రవికాంత్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, మోడల్ %ఎంఎ% రాష్ట్ర ప్రాజెక్ట్ మేనేజర్ బి. హరి కృష్ణ కుమార్, జిల్లా మేనేజర్ బి.అరుణ్, పలు శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# బట్టి బడ్జెట్ సబ్బండ వర్గాలను నిరాశపరిచింది

(మొదటి పేజీ తరువాయి)

ఉదరకొట్టిన కాంగ్రెస్ గత బడ్జెట్ లో 9200 కోట్ల కేటాయించి ఈ బడ్జెట్ లో కేవలం 11 ,400 కోట్లు మాత్రమే కేటాయించారు- బీసీ అభివృద్ధికి తక్కువ నిధులు కేటాయింపు అంటే వారిని అణగదొక్కే ప్రయత్నమే అన్నారు. విద్యార్థులకులి నాణ్యమైన భోజనం అందిస్తున్నాం అదనంగా సౌకర్యాలు కల్పిస్తున్నాం అని బడ్జెట్ లో గొప్పలు పలికారు వాస్తవం ఏమిటంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయం లో దాదాపు 900 మంది విద్యార్థులు నాసిరకం భోజనం తిని అస్వస్థతకు గురి అయ్యారని మండిపడ్డారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం అని బట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పారని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎంత మంది రైతు కూలీలకు 12 వేలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.మహిళలకు 2500,తులం బంగారం, నిరుద్యోగులకు 4 వేల భృతి సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాల ఊసే లేదన్నారు.

# మొరం అక్రమ తవ్వకాలు

(మొదటి పేజీ తరువాయి)

తవ్వాకాలపై ప్రభుత్వం కఠినంగా ఉంది. జిల్లా కలెక్టర్ రాజీవగాంధీ హన్మంత్, సీపీ, సాయి చైతన్య కఠినంగా వ్యవహరిస్తున్నారు. కింది స్థాయి అధికారులు కూడ కఠినంగా ఉంటే ఇలాంటి తప్పులు చేయకుండా వుంటారు. ఇలాంటి తవ్వకాలపై మైనింగ్ శాఖతో విచారణ జరిపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మాడల్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, అందుకు మంజూరు ఇవ్వడంతో పాటు పనులు ప్రారంభించడం జరిగాయని, అట్టి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. రెండు పడక గదుల ఇళ్ల కాలనీలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయుటకై పైప్ లైన్ లు, ట్యాంకులు, సంపు ల నిర్మాణాలు త్వరితగతిన చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ఇంట్ర పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. బ్లాక్ మేకింగ్ యూనిట్ల తయారుకు మహిళా సంఘాలకు యూనిట్లు మంజూరు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, హౌసింగ్ పి.డి. విజయపాల్ రెడ్డి, మిషన్ భగీరథ, హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

**- మండల విద్యాధికారి సత్యనారాయణ**

**సూర్య మాక్లూర్**



ఈ నెల 21 నుంచి పది పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్ష సెంటర్లలో సర్వం సిద్ధం చేశామని మండల విద్యాధికారి కే.సత్య నారాయణ తెలిపారు.విద్యార్థులు ఒత్తిడి వీడి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు.మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కేజీబీవి,మహాత్మ జ్యోతిభాపూలే మరియు ప్రైవేట్ పాఠశాలల నుండి బాలురు 313 బాలికలు 332 మొత్తం 645 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాబోతున్నారు.నాల్గు సెంటర్లు ఏర్పాటు చేయనైందని పేర్కొన్నారు.

# జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ఆశీష్ సంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లో మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారి, ముఖ్య ప్రణాళిక అధికారులతో గ్రామాలలో తాగు నీటి సమస్యలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు, అవసరమైన పనులు చేపట్టాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారి ల ప్రతిపాదనల మేరకు తొలి విడతలో జిల్లా వ్యాప్తంగా (125) గ్రామాల్లో రూ. 118.11 లక్షల అంచనాలతో పనులు చేపట్టుటకు గ్రామ పంచాయతీ నిధులు, కృషియాల్ బ్యాలెన్స్ ఫండ్ నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో త్రాగునీటి వనరుల మరమ్మత్తులు, బోరు బావులు, పైప్ లైన్ లు , మొదలగు పనులు చేపట్టడం జరుగుతుందని



తెలిపారు. ఇకముందు త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడినచో అవసరమైన పనులకు ప్రతిపాదనలు సమర్పించ వలసినదిగా మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించడం జరిగినది. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ రమేష్, ముఖ్య ప్రణాళిక అధికారి రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి మురళీ లు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ సీపీ, పోతరాజ్ సాయి చైతన్య మంగళవారం అర్ధరాత్రి నగరంలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. నగరంలోని ఎల్ఐసీ చౌరస్తా, ఆర్ఆర్ చౌరస్తా, పెద్దబజార్, బోధన్ బస్టాండ్, రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాం డ్, ప్రాంతాల్లో అయన పర్యటించారు.ఆటో డ్రైవర్లతో మాట్లాడారు. వాహనా లకు సంబం దించిన ధ్రువ పత్రాలను తనిఖీ చేశారు. పని లేకుండా అర్ధ రాత్రి బయట తిరుగుతున్న యువతకు సీ పీ, కౌన్సిలింగ్ ఇచ్చారు. అమ్మది బజారు లో వ్యాపారులతో మాట్లాడారు, వ్యాపార కార్య కలాపాల గురించి అరా తీశారు. అనంతరం పోలీసులు రాత్రి వేల నిఘా పెంచమని తెలి పారు. పోలీసులు నిబంధనలు తప్పకుండ పాటించాలని సూసించారు.

## పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంగా పేరు మార్పును

### ఆర్యవైశ్యుల ఆందోళన ఆర్డీవోకు వినతి పత్రం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద ్యాలయంగా ఉన్న పేరును మార్చి ఆర్యవైశ్యుల మనోభావాలు కించపర్చే విధంగా మరొకరి పేరుగా మార్చడం చాల బాధాకరం. మొన్న ప్రభుత్వం చేసిన ఈ పనిని కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య సంఘం నుండి తీవ్రంగా ఖండిస్తున్నాం.వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని యధా విధంగా శ్రీ పొట్టి శ్రీరాములు గారి యధావిధంగా కోనసాగించాలని కోరు తూ పట్టణ అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ గుప్త ఆధ్వర్యంలో సుమారు 200 మంది ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, పెద్దలు,నాయకులు సోదరులతో బైక్ ర్యాలీ ద్వారా వెళ్లి గౌరవ %=ణూ% గారి ద్వారా ప్రభుత్వానికి మెమో రాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన ప్రతీ ఆర్యవైశ్యునికి గల్లీసంఘ %ూూ% లకి ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వైశ్యులు ప్రజాప్రతినిధులు దగ్గర్లో పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాల ఏర్పాటుకు సహకరిస్తాం

### - సీపీ, సాయి చైతన్య.

**సూర్య - మోపాల్**




జిల్లాలో తలసేమియా పిల్లల కోసం రక్తదాన శిబిరాల ఏర్పాటుకు సహక రిస్తామని సీపీ, సాయి చైతన్య పెర్క న్నారు. జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మెన్ బుస్సా ఆంజనేయులు ఆధ్వర్యంలో సభ్యులు సీపీని, బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవ కార్యక్రమాలను వారు వివరించారు. కార్యక్రమములో సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుణ్ బాబు, నిజామాబాద్ డివిజన్ ఛైర్మెన్ శ్రీశైలం, పీ ఆర్ఓ, బొద్దుల రామకృష్ణ, పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సారెడ్డి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి అలాగే ఎస్సీలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ కల్పించిన గొప్ప ఘనత కాంగ్రెస్ పార్టీ ది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టక్కరి గంగాధర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ దేశానికి ఆదర్శం

**సూర్య- బిక్కనూర్**



ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఆమోదం తెలపడం దేశానికే ఆదర్శమని, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుడుం జీవన్ చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ నాయకులు పొట్టిగిని శంకర్, లక్ష్మణ్, అశోక్, స్వామి, రాజు, దయా కర్, నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

## ముగిసిన సిద్ధిరామేశ్వరాలయ బ్రహ్మోత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ముగిసాయి. ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో మండలం నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా చివరి రోజు ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ కార్య నిర్వహణ అధికారి పద్మ శ్రీధర్ మాట్లాడుతూ ఆలయ బ్రహ్మోత్సవాలను జయప్రదం చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్న ప్రతి ఒక్కరికి, బ్రహ్మోత్సవాల నిర్వహణకు సహకరించిన అఖిలపక్ష నాయకులకు, ఆలయ అర్చకులకు కృతజ్ఞతలు తెలిపారు

## హెచ్ఐవి మీద అవగాహన పెంచుకోవాలి..

**సూర్య- నవీపేట్:**

హెచ్ఐవి మీద ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ సంస్థ లింక్ వర్కర్ ఒడ్డే రవి అన్నారు. బుధవారం అభంగపట్నం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో మిషన్ 95 క్యాంపెనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యాంపులో 24 మందికి రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వై.ఆర్.జి కేర్ లింకు వర్కర్స్ స్కీమ్ సంస్థ లింకు వర్కర్ రవి మాట్లాడుతూ.. గ్రామాలలో రిస్కు తగ్గించడానికి, అత్యంత ప్రమాదానికి దగ్గరగా ఉన్న గ్రామాన్ని ఎంచుకొని రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. హెచ్ఐవి బారిన పడకుండా ప్రతి ఒక్కరు హెచ్ఐవి మీద అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. హెచ్ఐవి వ్యాధి చాప కింద నీరుల ప్రవహిస్తుందని ఆ వ్యాధిని అరికట్టడానికి ప్రతి ఒక్కరం చేయి చేయి కలుపుదాం అని వివరించి చెప్పారు. భావితరాలను కాపాడుదాం హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత తెలంగా ణగా తీర్చిదిద్దం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సాయిరాం, ఏఎన్ఎం సుల్తానా బేగం, ఆశ వర్కర్ సుమలత, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కమ్మర్ పల్లి**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలం కేంద్రంలోని హాసకొ త్తూర్ గ్రామంలో విజేత యువజన కళా సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికలలో మాజీ సీనియర్ కార్యవర్గం మరియు కొత్త సభ్యుల సమక్షంలో కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడు బద్దంరవి ఉపాధ్యక్షుడు ఏనగంటి ప్రవీణ్ సెక్రటరీ పెద్ది నవీన్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెడ్డు రాజన్న, నరేష్, మల్లేష్, క్రాంతి, కిరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఫ్యాన్లు వితరణ చేసిన విద్యుత్ ఉద్యోగులు

**సూర్య మాక్లూర్**




విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మండలంలోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల దాస్ నగర్ పాఠశాల గదులలో ఫ్యాన్ల సౌకర్యం లేకపోవడంతో వేసవి తాపాన్ని తట్టుకోడానికి 20 ఫ్యాన్లు అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ మాట్లాడుతూ మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు.పాఠశాలకు ఎలాంటి సహాయ,సహకారాలు అందించ దానికైన సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్,1104 యూనియన్ కంపెనీ ప్రెసిడెంట్ రఘునందన్,జిల్లా కార్యదర్శి పి గంగాధర్,కో కన్వీనర్ తోట రాజశేఖర్,జేఏసీ నాయకులు బాలేష్ కుమార్,సురేష్ కుమార్, గంగారం నాయక్,నాంపల్లి మల్లేష్, మన్మోహన్, చంద్రశేఖర్,రాజేందర్, వేణుగోపాల్,నవీన్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి స్వప్న,విద్యార్థులు పాల్గొన్నారు.

## పడగల్ లో ఎంపీఓ పర్యవేక్షణ

**సూర్య వేల్పూర్**



మండలంలోని పడగల గ్రామంలో ఎంపీ ఓ సాయిలు పలు ప్రభుత్వ కార్యాలయంలో పర్యవేక్షణ చేశారు. మొదటగా పడగల్ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని తెలిపారు. అనంతరం పడగల్ అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలు హాజరుపై దృష్టి సారించాలని వేసవి కాలం దృష్ట్యా ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీకి వెళ్లి రికార్డులను పరిశీలించారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి సంబంధిత ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

**సూర్య రెంజల్**

అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక టిప్పర్ ను పట్టుకున్నట్లు ఎస్ఐ సాయన్న తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే రెంజల్ మండలంలోని బోర్గం గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో కందకుర్తి నుండి తాడిబిలోలీ వైపు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ను పట్టుకొని సంబంధించిన పత్రాలు పరిశీలించగా, లేకపోవడంతో టిప్పర్ను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. టిప్పర్ పై కేసు నమోదు చేసి సంబంధిత అధికారులకు అప్పగించనున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సూర్యప్రసాద్

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా అదనపు జిల్లా కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా దేవుని సూర్యప్రసాద్ నేడు బాధ్యతలు స్వీకరించారు. గత పదేళ్లుగా ఆయన న్యాయవాది గా ప్రాక్టీస్ చేసున్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆయనకి ఇచ్చిన బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీకి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# పశువులకు నీటి సమస్య లేకుండా చూడాలి..

## - స్పెషలాఫీసర్ తో మాట్లాడిన వెల్లుట్ల సంతోష్ కుమార్

**సూర్యఎల్లారెడ్డి:**
ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం లక్షలు నిధులు వెచ్చించి నిర్మించిన నీటితొట్టీ లు నిరుపయోగంగా మారాయి అని గ్రామస్తులు అంటున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ వెల్లుట్ల గ్రామ నీటితొట్టిల ను బుధవారం పరిశీలించారు. పశువుల నీటి తొట్టె నిర్వహణ సక్రమంగా లేక శిథిలావస్థ తో పాటు చెత్త కుండీ నీ తలపిస్తున్నాయి. దీంతో వెల్లుట్ల గ్రామంలో పశువులను నీటి తొట్లల్లో నీరులేక నీటి కోసం



చెరువులకో, లేక బోరుబావుల వద్దకో తీసుకొని వెళ్ళాల్సిన పరిస్థితున్నాయి. ప్రభుత్వం మూగ జీవాలకు తాగునీరు అందించేందుకు శిధిలావస్థలో వున్న నీటి తొట్టె లను శుభ్రం చేసి నీటినీ నింపి గ్రామ రైతుల పశువుల కు నీటిసౌకర్యం కల్పించలని శిథిలావస్థకుచేరిన వాటిని నీటితొట్లలో పిచ్చిమొక్క లు, చెత్తచెదారంతో నిండి నిరుపయోగంగా ఉన్న వాటిని శుభ్రం చేయాలని అధికారులతో చారవాని లో మాట్లాడారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టు కుని సంబంధిత అధికారులు తమ గ్రామాలలో శిధి లావస్థలో వున్న నీటి తొట్టెల ను వెంటనే బాగుచేయించాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యమా రాజయ్య, ఓట్లమ్ సాయిలు , ప్రకాష్ ,కన్నెబోయిన బాపురాజు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేసిన పూర్వ విద్యార్థులు.

**సూర్య, బీర్కూర్**
బీర్కూర్ మండలంలో 1986-87 సంవత్సరానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షల కోసం



విద్యార్థు లకు ప్యాడ్ లు మరియు పెన్నులను అందజేశారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మరియు గ్రామానికి పేరు తీసుకువచ్చే విధంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకన్న, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శివరాం, ఉపాధ్యాయులు రాధాకృష్ణ, క్యాక య్య, పూర్వ విద్యార్థులు ప్రవీణ్ , పరమేష్,అశోక్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణ పనులు చేస్తున్న మెదక్ జిల్లా రామాయంపేట కు చెందిన రాములు (40) అనే వ్యక్తికి బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తాకడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు.

**సూర్య,బీర్కూర్**
బీర్కూర్ మండల కేంద్రంలోని కామప్ప చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



మండల యువత అధ్యక్షుడు పాండు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం అలాగే ఎస్సీ వర్గీకరణ మరియు రాజీవ్ యువ వికాసం పథకం ఏర్పాటు చేయడంతో పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని, రాబోయే రోజులలో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆయన ఆకాంక్షించారు.

## ఎండుతున్న వరి పైరు ఆందోళనలో అన్నదాతలు.

**సూర్య, బీర్కూర్**
బీర్కూర్ మండల కేంద్రంలోని అన్నారం గ్రామంలో వరి పంట ఎండిపోతుందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా నీరందక వరి పంటలు



ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 10 ఎకరాల వరకు పైరు ఎండిందని మరికొన్ని రోజులు నీరు అందుకుంటే ఇంకా ఎక్కువ వరిపైరు ఎండుతుందని విచారం వ్యక్తం చేశారు. చేతికి వస్తున్న పంట ఎండడంతో ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో రైతన్నలు ఉన్నామని దయచేసి అధికారులు స్పందించి నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

## భయాన్ని వీడితేనే విజయం సాధిస్తారు

### - మాజీ ఐఏఎస్ చిరంజీవులు

**సూర్య వేల్పూర్**
వేల్పూర్ మండలం మోతె గ్రామం లోని జడ్పీఎస్ ఉన్నత పాఠశాలలో ఈరోజు పదవ తరగతి విద్యార్థులకు మాజీ ఐఏఎస్ చిరంజీవులు ఆత్మవిశ్వాసాన్ని నింపారు. మోతే గ్రామ వాస్తవ్యులైన మాజీ ఐఏఎస్



చిరంజీవిలు విద్యార్థులకు సూచనలు చేస్తూ భయాన్ని వీడితేనే విజయం సాధించగలరని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని అన్నారు. నేను కూడా ఒకప్పుడు ఇదే పాఠశాలలో చదివి ఐఏఎస్ గా రిటైర్ అయ్యానని అన్నారు ఇప్పుడు ఉన్న విద్యార్థులు కూడా చక్కగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ప్రస్తుతమున్న ఉపాధ్యాయులు సుశిక్షితులైన అనుభవం కలవారు ఉన్నారని వారి బోధనను ఉపయోగించుకొని ప్రతి విద్యార్థి ముందడుగు వేయాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు మంచి ఉత్తీర్ణత సాధించిన వారికి నా వంతు సహకారంగా తగిన పారితోషికం గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మాజీ ఐఏఎస్ కు షాలువ పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వైద్య గణేష్, పిడి సురేష్, ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలి

### - ఎంపీడీవో నరేష్



**సూర్య,లింగంపేట్**
త్రాగునీటికి ఇబ్బంది లేకుండా గ్రామాల్లో చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో నరేష్ సూచించారు.ఆయన బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో లేబర్ శాతం పెంచి ప్రతి కూలికి మెజర్మెంట్ ప్రకారం 300 రూపాయల కూలి పడేటట్లు పేమెంట్ చేయించాలన్నారు.నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కకు రెండు పూటల నీరు పట్టించి 100 శాతం దక్కించాలన్నారు.మండలంలో 96 శాతం ఇంటి టాక్స్ వసూలైనాయని మిగతా మూడు గ్రామాల్లో పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ మలహరి,ఏపీఓ నరేందర్,ముస్త్యాల పెద్ద రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**సూర్య వేల్పూర్**
వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామానికి పని నిమిత్తం పడిగెల గ్రామ నివాసి ఏనుగు బాల్ రెడ్డి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో అదే సమయంలో అంక్సాపూర్ గ్రామ నివాసి రోడ్డును దాటడానికి సైకిల్ పై వెళ్లడానికి ప్రయత్నించడంతో ద్విచక్ర వాహనం పై వెళ్తున్న బాల్ రెడ్డి అతని తప్పించే ప్రయత్నం చేయగా ద్విచక్ర వాహనంపై ఉన్న బాల్ రెడ్డి కింద పడడంతో తలకు తీవ్ర గాయమై రక్తస్రావం జరిగి గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన 108 కి ఫోన్ చేసి ఆర్మూర్ ఆసుపత్రికి తరలించారు.



## ప్రతి ఒక్కరూ చావా సినిమా చూడాలి

### - దేశ భక్తి పెంపొందించే విధంగా పిల్లలను తీర్చిదిద్దాలి

### - ప్రిన్స్ పాల్ అనిల్ జోషి

**సూర్య ఎల్లారెడ్డి**
దేశ భక్తి పెంపొందించే విధంగా పిల్లలను తయారు చెయ్యాలని చావా సినిమా ను చూపించినట్లు కృష్ణ వేణి స్కూల్ ప్రిన్ పాల్ అనిల్ జోషి ఒక ప్రకటన లో తెలిపారు ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణ



కేంద్రంలో వున్న కృష్ణ వేణి స్కూల్ పిల్లలను బుధ వారం నాగిరెడ్డి పెట్ మండలం లోని ప్రతాప్ థియేటర్ లో చావా సినిమా ను చూపించినట్లు తెలిపారు శివాజీ మహారాజ్ , అతని కుమారుడు శంభాజీ మహారాజ్ తెరమీద కనిపించగానే విద్యార్థుల నోటి వెంట వెలువడిన నినాదాలతో థియేటర్ మారుమోగిపోయింది, శంభాజీ మహారాజ్ ల దృశ్యాన్ని చూసిన విద్యార్థినిలు ఒక్కసారి లేచి నిలబడి చేతిని గుండెలపై పెట్టుకొని లయబద్ధంగా అచంచలమైన దేశభక్తి తో కూడిన నినాదాన్ని వినిపించారు.అని అన్నారు విద్యార్థిని విద్యార్థులకు చిన్ననాటి నుండి దేశభక్తిని కలిగే విధంగా పాఠాలు బోధించాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు సినిమా ప్రదర్శనకు విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తరలి వెళ్లారు

## నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కను కాపాడాలి

### - ఎంపీఓ మలహరి

**సూర్య,లింగంపేట్**
నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కను కాపాడాలని ఎంపీవో మలహరి అన్నారు.ఆయన బుధవారం లింగంపేట్ మండలంలోని జగదాంబ తండా, సూరాయిపల్లి గ్రామాలను సందర్శించి కంపోస్ట్ షెడ్డు,నర్సరీని పరిశీలించారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రమైనందున నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కుకు రెండు పూట నీళ్ళు పట్టించాలని నర్సరీ నిర్వహకులకు తెలిపారు.గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలించి గ్రామంలో పారిశుద్ధ్యం పనులు,మురికి కాలువలను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శిలు,నర్సరీ నిర్వాహకులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు కార్యశాల

### - డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 06**
ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కామారెడ్డి, కళాశాల సమావేశ మందిరంలో గురువారం 'హిస్టారికల్ నేరేటివ్స్ అండ్ ట్రైబల్ ఐడెంటిటీ – ఏ ఫోకస్ ఆన్ అన్సంగ్ హీరోస్ '( చారిత్రాత్మక కథనాలు మరియు గిరిజన గుర్తింపబడని హీరోలు ) అనే అంశంపై ఒకరోజు కార్యశాలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ కార్యశాల సమగ్ర సమాచారంతో కూడిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ టి. శ్రీనివాస్, చరిత్ర విశ్లేషకులు, అసిస్టెంట్ ప్రొఫెసర్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,నిర్మల్ హాజరుకానున్నట్లు వర్క్ షాప్ కన్వీనర్ చరిత్ర అధ్యాపకులు అంకం జయప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే కిష్టయ్య, అక్కడమిక్ సమన్వయకర్త డాక్టర్ పి. విశ్వప్రసాద్, అర్థశాస్త్ర, బోటనీ, హిందీ, గణిత,, రాజనీతి శాస్త్ర ఆచార్యులు డాక్టర్ ఎ.సుధాకర్, డాక్టర్ గణేష్, డాక్టర్ రాజ్ గంభీరావు, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఎన్. రాములు,డాక్టర్.దినకర్, డాక్టర్ జి. శ్రీనివాసరావు, డాక్టర్. చంద్రశేఖర్ గౌడ్, వృక్ష, రసాయన శాస్త్ర సహాయ ఆచార్యులు శ్రీవల్లి, మానస తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజలు హర్షించే విధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్!!

### - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వెల్లడి

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ సలహాదారునిగా ఉన్నఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ శాఖలకు తగిన ప్రాధాన్యం లభించేలా ప్రయత్నం చేసి భారీ మొత్తంలో నిధులు రాబట్టుకోవడం జరిగిందని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. మైనార్టీ శాఖకు 3591 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి 40232కోట్లు, ఎస్టీ సంక్షేమానికి 17169 కోట్లు, బీసీ సంక్షేమానికి 11405 కోట్లు మూడు లక్షల నాలుగు,వేల 965 కోట్లతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసే విధంగా తెలంగాణ బడ్జెట్ వ్యవసాయ అనుబంధ రంగానికి పెద్ద పీట వేస్తూ 24439 కోట్లు కేటాయించారు. స్త్రీ శిశు సంక్షేమానికి 2862 కోట్లు, వైద్య ఆరోగ్య శాఖకు 12,393 కోట్లు విద్య రంగానికి 28108 కోట్లు నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. వ్యవసాయ రంగానికి నీటిని అందించడానికి నీటిపారుదల శాఖకి 27373 కోట్లు కేటాయించి రైతు పక్షపాతి ప్రభుత్వంగా ముద్ర వేసుకున్నాం . పట్టణాభివృద్ధి తో పాటు పల్లెల అభివృద్ధికి బడ్జెట్లో పెద్దపీట వేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్లో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాం వారిని కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పలు పథకాలను ప్రతిపాదించిన రేవంత్ సర్కారు. గ్రామీణ మహిళాభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రంగాలకే



బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ హామీల అమలుకు దాదాపుగా రూ.56084 వేల కోట్లకు పైగా నిధులు ముఖ్యంగా రైతు భరోసా పథకానికి రూ.18 వేల కోట్లతో కలిపి ఒక్క వ్యవసాయ శాఖకే అత్యధికంగా రూ.43 వేల కోట్లకు పైగా నిధులు సంక్షేమ శాఖలన్నింటికీ కలిపి రూ.40 వేల కోట్లు,విద్యుత్ శాఖకు రూ.21221 వేల కోట్లు, వైద్యశాఖకు రూ.12393 వేల కోట్లు నిధులుకేటాయించారు అన్ని వర్గాల ప్రజలు హర్షించే విధంగా తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.

## గోలి లింగాల్ వద్ద ఇసుక ట్రాక్టర్ ట్రాలీ బోల్తా.

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని గోలి లింగాల్ గ్రామ శివారులోని మంజీరా నది నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ట్రాలీ వరి పంట పొలంలో బోల్తా పడింది. మండలంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం నాగిరెడ్డిపేట గ్రామానికి 20 ట్రాక్టర్లకు, జలాల్ పూర్ గ్రామానికి 22 ట్రాక్టర్లకు గోలి లింగాల్ శివారులోని మంజీరా నది నుంచి ఇసుకను తరలించేందుకు అనుమతులు ఇచ్చినట్టు ఆర్ ఐ ముహమ్మద్ తెలిపారు. మంజీరా నది నుంచి ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తుండగా గ్రామ శివారులో వాడి గ్రామానికి చెందిన మన్నే వెంకట్ వరి పంట పొలంలో ఇసుక ట్రాక్టర్ ట్రాలీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇసుక ట్రాక్టర్ ట్రాలీ వరి పంట పొలంలో బోల్తాపడడంతో, ట్రాలీలో ఉన్న ఇసుక వరి పంటపై పడి తమకు నష్టం వాటిల్లిందని రైతు మన్నె వెంకట్ ఆరోపించారు. రెవిన్యూ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

### - 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ఫలించింది

### - హర్షం వ్యక్తం చేస్తున్నా ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య, నాగిరెడ్డి పేట్**

ఎస్సీ వర్గీకరణ చట్టం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతగా నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ ప్రజా ప్రతినిధులు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు బుధవారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పద్మం భూషణ్ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాల వర్గీకరణ కోసం 30 ఏళ్ల పోరాటం ఫలించిందని 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో పాలుపంచుకున్న ఎంఆర్పిఎస్ కార్యకర్తలకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నామన్నారు. అలాగే పోరాటంలో అమరులైన అమరవీరులకు నివాళులు అర్పించారు. అమరుల త్యాగాలు వృధా కానివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రానున్న రోజుల్లో ఏ నోటిఫికేషన్ వేసిన వర్గీకరణతోనే వేయాలని డిమాండ్ చేశారు. మాదిగల కళా నెరవేర్చిన ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జగ్గీ జయరాజ్, మాదిగ జర్నలిస్టు ఫోరం నాయకులు కుంటోళ్ల యాదయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తొంట సాయిలు, నాయకులు బాబురావు, రవి, సాయిలు, వివిధ గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.





## ఆత్మవిశ్వాసం ఉంటే అద్భుతాలు సాధిస్తారు

### - జిల్లా కలెక్టర్ అశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

దివ్యాంగ విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ఉంటే జీవితంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. సమగ్ర శిక్ష కామారెడ్డి జిల్లా మరియు భారతీయ దివ్యాంగుల పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి దివ్యాంగ విద్యార్థుల కు ఉపకరణాలు పంపిణీ శిబిరాన్ని బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దివ్యాంగు లను వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. 2014 లో ఒక దివ్యంగా విద్యార్థి సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో టాపర్ గా నిల్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జిల్లాలో గుర్తించబడిన 207 మంది దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. భవిత కేంద్రాలను సమర్థంగా నిర్వహిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్నటువంటి సహిత విద్య కార్యకల ాపాలను వివరించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, అలీమ్ కో ప్రతినిధులు, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు నాగ వేందర్,కృష్ణ చైతన్య, వేణుగోపాల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ పతి , ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ సహిత విద్య రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పడగల్ లో ఎంపీఓ పర్యవేక్షణ

**సూర్య వేల్పూర్**

మండలంలోని పడగల గ్రామంలో ఎంపీ ఓ సాయిలు పలు ప్రభుత్వ కార్యాలయంలో పర్యవేక్షణ చేశారు. మొదటగా పడగల్ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని తెలిపారు. అనంతరం పడగల్ అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలు హాజరుపై దృష్టి సారించాలని వేసవి కాలం దృష్ట్యా ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీకి వెళ్లి రికార్డులను పరిశీలించారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి సంబంధిత ఉపాధ్యాయులు ఉన్నారు.

## జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సూర్యప్రసాద్

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా అదనపు జిల్లా కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా దేవుని సూర్యప్రసాద్ నేడు బాధ్యతలు స్వీకరించారు. గత పదేళ్లుగా ఆయన న్యాయవాది గా ప్రాక్టీస్ చేసున్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆయనకి ఇచ్చిన బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీకి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## స్వయం పాలన దినోత్సవం. సందర్భంగా బాలికలే ఉపాధ్యాయురాలైన వేళ

**సూర్య ఎల్లారెడ్డి**

ఎలాంటి మండలంలోని గండి మాసం పేట్ గ్రామంలోని పాఠశాల స్వయం పాలన దినోత్సవం ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు రేణుక మేడం ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థినిలు స్వయం పలన వేషధారణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదవ తరగతి విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. టి. మీనాక్షి ప్రధానోపాధ్యాయురాలిగాబీ సిహెచ్, జయ దీప్ ఉపాధ్యాయునిగా టి.మమత ఉపాధ్యాయురాలుగా పనిచేశారు. ఈ కార్యక్రమాన్ని చాలా ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహిం చారు. పిల్లలలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసమే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రేణుక ఉపాధ్యాయులు వెంకటయ్యబీ విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మురికి కాలువల పుడికతీత ను పరిశీలించిన ఎంపీ ఓ అతినారపు ప్రకాష్...!




**సూర్య ఎల్లారెడ్డి**

అన్నాసాగర్ గ్రామ పంచాయతీలో బుధవారం ఎం పి ఓ అతినారపు ప్రకాష్ శానిటేషన్ లో భాగంగా మురికి కాలువల పూడిక తీతను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి తో మాట్లాడారు ఆయన మాట్లాడుతూ మురికి కాలువలను శుభ్రం చేసే విధంగా చూడాలని ఆయన అన్నారు గ్రామంలోని విధులను ఎప్పటికప్పుడు చెత్త లేకుండా శు భ్రపరచాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు విధి దీపాలు సైతం వెలుగుతున్నాయా లేదా అని పరిశీలించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కమ్మర్ పల్లి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండలం కేంద్రంలోని హాసకొ త్తూర్ గ్రామంలో విజేత యువజన కళా సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికలలో మాజీ సీనియర్ కార్యవర్గం మరియు కొత్త సభ్యుల సమక్షంలో కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడు బద్దంరవి ఉపాధ్యక్షుడు ఏనగంటి ప్రవీణ్ సెక్రటరీ పెద్ది నవీన్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెడ్డు రాజన్న, నరేష్, మల్లేష్, క్రాంతి, కిరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఫ్యాన్లు వితరణ చేసిన విద్యుత్ ఉద్యోగులు

**సూర్య మాక్లూర్**

విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మండలంలోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల దాస్ నగర్ పాఠశాల గదులలో ఫ్యాన్ల సౌకర్యం లేకపోవడంతో వేసవి తాపాన్ని తట్టుకోడానికి 20 ఫ్యాన్లు అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ మాట్లాడుతూ మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు.పాఠశాలకు ఎలాంటి సహాయ,సహకారాలు అందించ డానికైన సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్,1104 యూనియన్ కంపెనీ ప్రెసిడెంట్ రఘునందన్,జిల్లా కార్యదర్శి పి గంగాధర్,కో కన్వీనర్ తోట రాజశేఖర్,జేఏసీ నాయకులు బాలేష్ కుమార్,సురేష్ కుమార్, గంగారం నాయక్,నాంపల్లి మల్లేష్, మన్మోహన్, చంద్రశేఖర్,రాజేందర్, వేణుగోపాల్,నవీన్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి స్వప్న,విద్యార్థులు పాల్గొన్నారు.